

అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 51 | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# రేపు 51 మండలాల్లో తీవ్రవడగాలులు




**-- మరో 49 మండలాల్లో వడగాలులు**

**-- ఎల్లుండి కూడా ఇదే పరిస్థితి**

**-- ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ జైన్ వెల్లడి**

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 12):**
ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం 51 మండలాల్లో తీవ్రవడగాలులు, 49 మండలాల్లో వడగాలులు, మంగళవారం 53 మండలాల్లో తీవ్రవడగాలులు, 57 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వడగాల్పులు, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు.ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో 9, విజయనగరం 18, పార్వతీపురంమన్యం 15, అల్లూరి 1, పోలవరం 3, అనకాపల్లి 3, ఏలూరు 2 మండలాల్లో తీవ్రవడగాలులు(51) వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. అలాగే శ్రీకాకుళం 2, విజయనగరం 5,అల్లూరి 4, పోలవరం 9, అనకాపల్లి 5, కాకినాడ 5, తూర్పుగోదావరి 9, ఏలూరు 4, ఎన్టీఆర్ 3, పల్నాడు 2, నంద్యాల 1 మండలాల్లో వడగాలులు(49) ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు గల కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు.అదే విధంగా కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

## ఏపీలో 19న ఫలితాల విడుదలకు కసరత్తు

**(అంకుశం, హైదరాబాద్/అమరావతి, ఏప్రిల్ 11):**
తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు ఆదివారం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో 66.2 శాతం, ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 70.58 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు. ఈ ఫలితాల్లో ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 4,89,123 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో ఉత్తీర్ణత శాతం 74.4 కాగా.. బాలురు ఉత్తీర్ణత శాతం 57.69గా ఉంది. ద్వితీయ ఇంటర్ పరీక్షలకు మొత్తంగా 5,07,948 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,58,490 మంది (70.34 శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 78.65గా ఉండగా.. బాలుర ఉత్తీర్ణత 62.50 శాతంగా నమోదైంది. ప్రథమ ఇంటర్‌లో 66.20 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 66.94 శాతం మంది, ఒకేషనల్‌లో 59.30 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 75.34శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 75.61 శాతం, ఒకేషనల్‌లో 72.71 శాతంగా ఉంది. ఇదిలా ఉండగా ఏపీలో ఇంటర్ ఫలితాలను


19న విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# చంద్రబాబు దూరదృష్టి.. ఐబీఎంకు విశాఖ స్వాగతం

**-- అమరావతిలో క్వాంటమ్.. మహత్తర ముందడుగు**

**-- మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖతా వేదికగా వెల్లడి**

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 11):**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటమ్ ఏర్పాటు చిన్న చిన్న అడుగులు కాదని.. ఓ మహత్తర ముందడుగని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి ప్రతి రోజూ మమ్మల్ని ఆశ్చర్యపరుస్తోందన్నారు. ఐటీ దిగ్గజం ఐబీఎంకు విశాఖ స్వాగతం పలుకుతోందని హర్షం వ్యక్తం చేస్తూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఐబీఎం కార్యకలాపాలు ప్రారంభమవుతున్న సంకేతాలతో విశాఖ నగరానికి ఐటీ పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. విశాఖ ఐటీ హబ్‌గా మరింత బలపడుతోందని ధీమా వ్యక్తం చేశారు.




## తిరుమల వెంకన్నజూలై నెల

# దర్శన కోటా విడుదల



**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 12:**
తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కు2026 జూలై నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.
ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.
ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.
21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల
కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.
వర్చువల్ సేవల కోటా విడుదల
వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.
23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల
అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.
శ్రీవాణి దర్శన కోటా విడుదల
శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.
వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...
వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.
24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల
ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.
తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...
తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

# ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు

మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కార్ ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్? 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోం దని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మాట్లాడు తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్?, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు



పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**అంత హడావుడి ఎందుకు?**

మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. అందులో 2029 పార్లమెంట్ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంతోపాటు, లోకసభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలను మహిళలకు కేటాయించేలా బిల్లులు పెట్టనున్నారు. కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు, లోక్‌సభ స్థానాలకు పెంచేందుకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు కేంద్ర మంత్రివర్గం బుధవారమే ఆమోదం తెలిపినట్లు సమాచారం. అయితే ఇదంతా ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుత తమిళనాడు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందడం కోసమే చేస్తున్నారని కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ విమర్శిస్తున్నాయి.

**ప్రమాదకర పరిణామాలకు దారితీయెచ్చు!**

కాగా, ప్రభుత్వం హడావుడిగా చేపడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియ ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని కాంగ్రెస్ కమ్యునికేషన్ ఇన్?ఛార్జ్? జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ హెచ్చరించారు. ప్రస్తుతమున్న నియోజకవర్గాల సంఖ్య విషయంలో తాము ఎలాంటి అస్థిరత కలగకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన విషయంలో రాజ్యాం గాన్ని సవరించడానికి ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కాంగ్రెస్ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇది చాలా సున్నితమైన అంశమని, ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉన్నం దున ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. వీటితోపాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు గురించి, అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పం దం గురించి కూడా సీడబ్ల్యూసీలో కాంగ్రెస్ సమీక్షించింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడింది. కాల్పుల విరమణ విషయంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందని, తద్వారా విదేశాంగ విధానంలో మన దేశం వెనుకబడేలా మోదీ సర్కార్ చేసిందని దుయ్యబట్టింది. కాల్పుల విరమణ చర్చల విషయంలో ప్రధాని మోదీ ఎక్కడా ఎందుకు కనిపించలేదని ప్రశ్నించింది.

# గ్రామ సమస్యల పై ప్రజా దర్బార్
# పరిటాల శ్రీరామ్ కు వినతులు !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 10:** తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలు, ధర్మవరం పట్టణానికి చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇందులో ప్రధానంగా ధర్మవరం మండలం మల్కాపురం గ్రామంలో నీటి సమస్యపై గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని.. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. మల్కాపురం గ్రామంలో స్మశాన వాటిక, పంచాయతీ కార్యాలయం నిర్మాణంతో పాటు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంక్ డ్యామేజ్ అయిందని ఆ స్థానంలో కొత్తది నిర్మించాలని.. ఒక బోర్ వేయించాలన్నారు. వీధి లైట్లు, సీసీ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. బడన్నపల్లి గ్రామంలో స్మశానవాటిక నిర్మించాలని గ్రామస్థులు అభ్యర్థించారు. వీధిలైట్లు లేక రాత్రి వేళ్లలో విష పురుగులు ప్రజల్ని కరిచే పరిస్థితి వస్తోందన్నారు. పోతుకుంటలో స్మశాన వాటిక మూడున్నర ఎకరాల్లో ఉన్నప్పటికీ అక్కడ ముళ్ల పొదలతో నిండిపోయి ఉందన్నారు. దీనిని శుభ్రం చేయించి కంచె వేయించాలన్నారు. అలాగే కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో కూడా సమస్యలు ఉన్నాయన్నారు. ఇటు ధర్మవరం పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు కావాలంటూ వినతి పత్రాలు అందజేశారు. ఇటు చేనేత కార్మికులు కూడా తమకు పింఛన్ వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై శ్రీరామ్ స్పందిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీడీఓతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. చేనేతల పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి కూడా వచ్చేలా చూస్తామన్నారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందవద్దని శ్రీరామ్ అన్నారు.ఆయన వెంట నీలయ్య గారి ఫణి కుమార్ బీమనేని మహేష్ చౌదరి, సాకే మద్దిలేటి,రాఘవ రెడ్డి,నాగూర్ హుసేన్, శ్రీ శైలం పురుషోత్తం రెడ్డి అంబటి సనత్,తదితరులు పాల్గొన్నారు.



**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**

ధర్మవరం మండలానికి చెందిన ముగ్గురికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నడిమిగట్టుపల్లికి చెందిన వి.రాహుల్ నాయక్ కి రూ.25.58వేలు, కుణుతూరుకి చెందిన శ్రీజ రెడ్డికి రూ.25.79వేలు, పోతుకుంటకి చెందిన అల్లం వాణికి రూ.30,51వేలు మొత్తం రూ.81.88లక్షల చెక్కులు అందజేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అన్ని ఆసుపత్రుల్లో ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని శ్రీరామ్ సూచించారు....

# గృహ గణనలో ఇప్పటికే 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్

2027 జనగణన తొలి విడతలో భాగంగా నిర్వహిస్తున్న గృహ గణన(హూ)లో ఇప్పటివరకు 5.72 లక్షలకు పైగా కుటుంబాలు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకున్నాయి. ఈ విషయాన్ని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ వెల్లడించారు. ఈ అంశం జనగణనతో ముడిపడిన డిజిటల్ సదుపాయాల్లో పెరుగుతున్న ప్రజా భాగస్వామ్యాన్ని అద్దం పడుతోందని ఆయన తెలిపారు. లక్షలాది కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే గృహ గణన సమాచారాన్ని సమర్పించడం ద్వారా దేశ నిర్మాణం కోసం వేగవంతమైన, స్మార్ట్‌గా, సౌకర్యవంతంగా ఉండే మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆర్‌జీఐ ఒక ట్వీట్ చేశారు.




**స్వీయ గణన – ఐడీ జనరేషన్ – వెరిఫికేషన్**

దేశంలో తొలి విడత గృహ గణన ప్రక్రియ ఏప్రిల్ 1న 5 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభమైంది. ఈ జాబితాలో గోవా, కర్ణాటక, మిజోరాం, ఒడిశా, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, దిల్లీ (న్యూదిల్లీ మున్సిపల్ కౌన్సిల్ – ఎన్‌డీఎంసీ ప్రాంతం, దిల్లీ కంటోన్మెంట్ బోర్డు పరిధి మాత్రమే) ఉన్నాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని కుటుంబాలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకో వచ్చు. కుటుంబాలకు స్వీయ గణన చేసుకునే అవకాశాన్ని ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను (https://se.census.gov.in/) రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా అందుబాటులోకి తెచ్చింది. దీనిలో అడిగే ప్రశ్నలకు ప్రజలు స్వయంగా సమాధానాలను నమోదు చేయొచ్చు. అన్ని ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాక, ఎస్‌ఈ ఐడీ (Self-Enumeration ID) జనరేట్ అవుతుంది. తదుపరిగా ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు జరగనున్న డోర్ టు డోర్ గృహ గణన సందర్భంగా వెరిఫికేషన్ కోసం తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ఎస్‌ఈ ఐడీని ప్రజలు అందిస్తారు.

**ప్రత్యేక మొబైల్ యాప్ – ప్రతీ కుటుంబానికి 33 ప్రశ్నలు**

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీన్ని రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు విడతలవారీగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో(యూటీలు) గృహ గణన జరుగుతుంది. రాష్ట్రాలు, యూటీలు తమ సౌలభ్యాన్ని బట్టి గరిష్ఠంగా 30 రోజులు కూడా ఈ ప్రక్రియను నిర్వహించుకోవచ్చు. తొలుత అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 15 రోజుల పాటు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కోసం ప్రజలకు అవకాశం ఇస్తారు. ఆ గడువు ముగిసిన మరుసటి రోజు నుంచే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ మొదలుపెడతారు. ప్రతీ ఇంటికి చెందిన కుటుంబాన్ని 33 ప్రశ్నలు అడిగి సమాధానాలను నమోదు చేస్తారు. కుటుంబ పెద్ద సమాచారం, పేరు, లింగం, ఇంటి యాజమాన్యం వివరాలు, ఇంట్లోని కనీస వసతులపైనే ఈ ప్రశ్నలన్నీ ఉంటాయి. ఈ సమాచారం నమోదు కోసం ఎన్యుమరేటర్లు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తారు. మొత్తం మీద ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్‌గా జరుగుతుంది. ఇక జనగణన రెండో దశ 2027 ఫిబ్రవరిలో మొదలవు తుంది. అయితే మంచుతో కూడిన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చోట్ల 2026 సెప్టెంబరులోనే జనగణన రెండో దశ ప్రక్రియను నిర్వహిస్తారు.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎప్పుడు?**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ వేర్వేరు తేదీల్లో జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 1 నుంచి మే 30 వరకు జరుగుతుంది. తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుంది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.

## పీఎన్జీ కనెక్షన్లు పెరగాలి..

-మొదటిపేజీ తరువాయి

జాప్యం ఉండకూడదని, టార్గెట్ ఎట్టిపరిస్థితుల్లో చేరుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గహ అవసరాలకు సంబంధించి గ్యాస్ సరఫరాలో సమస్యలను అధిగమించామని తెలిపారు. డొమస్టిక్ పంపిణీకి సంబంధించి సమస్యను తగ్గించామని... త్వరలో సాధారణ స్థితికి తీసుకువస్తామన్నారు. శ్రీకాకుళం -- కాకినాడ నేచురల్ గ్యాస్ పైప్ లైన్ పనుల్లో జాప్యంపై సీఎం అధికారుల వివరణ కోరారు. దీనికి సంబంధించి కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని అధికారులు చెప్పడంతో... సమీక్ష నుంచే కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి ముఖ్యమంత్రి ఫోన్ చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున వెంటనే పనులు పూర్తి చేసేలా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ శుక్రవారం విడుదల చేసిన తన మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించింది. బీజేపీ కనుక అధికారంలోకి వస్తే చొరబాటుదారులపై కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేసింది. బంగాల్?లోని ప్రతి మహిళకు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 45 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏడో వేతన సంఘం ఏర్పాటు చేస్తామని పేర్కొంది. బంగాల్ ఎన్నికల కోసం బీజేపీ శుక్రవారం సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేసింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ సంకల్ప పత్రం రైతులు, మహిళలు, యువతకు మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు. బంగాల్ సంస్కృతిని చూసి గర్వపడే ప్రతి పౌరుడికి ఇది సరికొత్త ఆశలు కల్పిస్తుందన్నారు. ఈ పత్రం 'సోనార్ బంగ్లా' (బంగారు బంగాల్) సృష్టికి ఒక రోడ్ మ్యాప్ అని పేర్కొన్నారు.

**మహిళలను ఆకట్టుకునేందుకు!**

మహిళా ఓటర్లను ఆకట్టుకులనేందుకు, రాష్ట్రంలోని మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామని తమ బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ ఫోర్స్‌తో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు.

**మమతపై విమర్శల జల్లు**

మరోవైపు అధికారంలో ఉన్న మమత బెనర్జీ ప్రభుత్వంపై అమిత్? షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 15 ఏళ్ల తృణమూల్? కాంగ్రెస్? పాలన ప్రజలకు ఒక పీడకలగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. "ప్రజలు ఎంతో ఆశతో మమతా దీదీకి అధికారం ఇచ్చారు. కానీ ఈ రోజు వారే మార్పు కోరుకుంటున్నారు" అని అన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నీతీశ్ కుమార్

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు భవనంలో రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నీతీశ్ హిందీలో ప్రమాణం చేయగా ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘవాల్‌తో పాటు జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝూ, కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సహా తదితరులు హాజరయ్యారు. నీతీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నుకోవడంతో బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఆయన ప్రస్థానం ముగిసినట్లే అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14న ఎన్.డి.ఏ. కూటమి బిహార్‌కు కొత్త సీఎంను ఎన్నుకోనుంది. ఈ మేరకు ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరిని సీఎం పదవి వరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

## ఇంధన భద్రతపై గల్ఫ్ దేశాలతో చర్చలు

ఇంటర్నెట్ డెస్క్: లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న దాడులపై భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో అనేక మంది ప్రజలు ప్రాణాలు కల్పోవడం బాధాకరమన్నారు. పశ్చిమాసియాలోని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని.. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతపై ఎప్పటికప్పుడు అక్కడి భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు.

## రాయలసీమను రతనాల సీమలా మారుస్తున్న చంద్రబాబు

అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి..

పూల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 10:** రాయలసీమ రతనాల సీమగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు విశేషంగా కృషి చేస్తున్నారని అటువంటిది చంద్రబాబుపై విమర్శలు చేస్తారా అంటూ పూల నాగరాజు నిలదీశారురాయలసీమకు జగన్ రెడ్డి కుటుంబం ద్రోహం చేస్తే... టీడీపి ప్రభుత్వం న్యాయం చేసిందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. అందుకు సాక్ష్యం నేడు రాయలసీమలోని జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై అనంతపురంలో వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశామో వివరించాలన్నారు. జగన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలనలో రాయలసీమ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జీఓ 365 తో జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. రాయలసీమ రైతులకు ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని కూడా జగన్ రద్దీ చేశారన్నారు. హంద్రీనీవా కెనాల్ 1700 క్యూసెక్కుల సామర్థ్యాన్ని 3,500 క్యూసెక్కుల సామర్థ్యానికి జగన్ ఎందుకు పెంచలేకపోయారని నిలదీశారు. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్టు కూటమి ప్రభుత్వం ఎలా అపివేస్తుందన్నారు. 2021లో ఆగిపోయిన లిఫ్ట్ నిర్మాణాలకు నాలుగేళ్ళల్లో అనుమతులు ఎందుకు సాధించలేకపోయారన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి కుట్ర చేసింది రాయలసీమ వాసులు ఇంకా మర్చిపోలేదన్నారు. 2026-27 ఆర్థిక బడ్జెట్ లో రూ.10,014 కోట్లు ఒక్క రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించిన కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దాదాపు రాయలసీమ హార్టికల్చర్ హబ్ కోసం రూ.30 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. రాయలసీమ ద్రోహివి కాబట్టే నీకు 11 సీట్లు ఇచ్చారన్నది మర్చిపోవదన్నారు. సీమలో సిరి సంపదలు పండించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్తో సహా నేటి రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం ఎన్టీఆర్. చంద్రబాబు నిర్మించినవేనని పూల నాగరాజు గారు పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే ఒక యజ్ఞానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూనుకున్నారని, దానికి రాక్షసుల్లా వైసీపీ నాయకులు అడ్డుపడకుండా సహకరించాలని హితవు పూల నాగరాజు హితవు పలికారు.

# రెవెన్యూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్'

**- 1100 కాల్ సెంటర్ ద్వారా కూడా ఫిర్యాదులు**

**- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**

**అంకుశం న్యూస్ విజయనగరం, ఏప్రిల్ 12 :** విజయనగరం జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.

**అర్జీదారులు గమనించాల్సిన ముఖ్య అంశాలు:-**

పూర్తి వివరాలు: దరఖాస్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలి. సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలి.

పాత రశీదు: గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధించిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకురావాలి.

**డిజిటల్ అప్‌డేట్స్:**

అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం గామీ సౌకర్యం కల్పించింది. పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడతాయి.



**రాకుండానే ఫిర్యాదు చేయండి (డిజిటల్ సేవలు):**

కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా ఎవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీఱ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అలాగే సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చు.

**భూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్'**

ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించబడుతుంది.

ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికార్డులతో ఈ క్లినిక్‌కు హాజరవుతారు.

**వేగవంతమైన పరిష్కారం:** రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# లాటరీలు, జూదంపై కఠిన చర్యలు

**- ఎస్పీ తుషార్ డూడి.**

**అంకుశం న్యూస్ చిత్తూరు ఏప్రిల్ 12 :** చిత్తూరు జిల్లాలో ఎక్కడ క్రికెట్ బెట్టింగ్లు జూదం జరగడానికి వీల్లేదని కఠినంగా వ్యవహరించాలని ఎంతటి వారినైనా వదలకుండా చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణపై ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో అక్రమ బెట్టింగ్, లాటరీలు, జూద కార్యకలాపాలు ఏ పరిస్థితుల్లోనూ పెరగకుండా కట్టడి చేయాలని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఐపీఎల్ మ్యాచ్‌లను ఆధారంగా చేసుకుని ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని తెలిపారు.

ఈ తరహా అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయిన వ్యక్తులు దానిలో నుండి బయటపడలేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఇలాంటి చర్యలు కేవలం వ్యక్తిగత జీవితానికే కాకుండా, మొత్తం కుటుంబంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, సమాజంలో నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు తమ పరిధిలోని అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెంచాలని సూచించారు.



అలాగే, అక్రమ లాటరీలు మరియు జూద కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, ఎవరైనా ఈ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఈ అక్రమ వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించాలన్నారు.

పోలీసు అధికారులు తమ పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఐపీఎల్ బెట్టింగ్, జూదం వంటి అక్రమ కార్యకలాపాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమ బెట్టింగ్ లేదా జూదం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా చిత్తూరు పోలీస్ ఔష్ఘ్ఖ్యిఖజూజూ నెంబర్ 9440900005 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రెడ్డివారి కుంట చెరువు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి





**- చెరువు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**- హంద్రీనీవా ద్వారా చెరువుకు నీరు అందించేలా ప్రణాళికలు**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 12:** కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు నెలలోగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువు మరమ్మతుపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె ఆదివారం పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులు కూడా నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనులు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కట్ట నిర్మాణం, రివిటింగ్ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ. 9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆ పనులు కూడా పూర్తి చేస్తే చెరువుకు నీరు ప్రతి ఏటా అందుతుందన్నారు.

## వివేకానంద మినీ స్టేడియం అభివృద్ధికి కృషి సమీండ్ల వాణి

**జగిత్యాల :** శారీరక దృఢత్వానికి వాకింగ్ వంటి అలవాట్లు ఎంతో ఉపయోగకరమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి అన్నారు.



జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన డెయిలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాల అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అవసరాలను చైర్ పర్సన్‌కు వివరించగా, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వాకర్స్ పాల్గొన్నారు.

## బొడ్డు, ఎలికా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

**కనిగిరి ఏప్రిల్ 12 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామ వాస్తవ్యులు వెంకటేశ్వరరావు శ్రీమతి రవీంద్రమ్మ దంపతుల ప్రథమ పుత్రుడు వినోద్ కుమార్, సి ఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామ వాస్తవ్యులు ఎలుక వెంగయ్య శ్రీమతి వరలక్ష్మీ దంపతుల ప్రథమ పుత్రిక లక్ష్మీ సౌభాగ్యవతి వెంకట నాగమణి ల వివాహ వేడుకలు ఆదివారం ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు అత్యంత సన్నిహితులైన బొడ్డు వారి వివాహ వేడుకలలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ ఎన్నికల పెదమాల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, మానం వెంగళరావు (రెడ్డి) చెనికల కొండయ్య (పెద్దాయన) చెనికల ప్రభాకర్, బొడ్డు దానమయ్య, చెనికల రసూల్ అండ్ సన్స్, మానం కిరణ్, చెనికల మాధవ, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, బొడ్డు వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.





## పుట్టపర్తిలో 13న జిల్లాలోని కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" ఏర్పాటులి

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 12 :**శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పట్టణం లోని జిల్లా కలెక్టరేట్ లో 13న సోమవారం జిల్లా నందలి కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుంది." ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు

## ఈతకు వెళ్లి ముగ్గురు బాలుర మృతి

**-- పెదబయలులో విషాం**

**(అంకుశం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏప్రిల్ 12):** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో ఆదివారం ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతి చెందారు. మండలంలోని పన్నెడా గ్రామానికి చెందిన ఐదుగురు బాలురు మత్స్యగెడ్డలో ఈతకు వెళ్లారు. వీరిలో నలుగురు ప్రమాదవశాత్తు మునిగిపోగా.. మరొకరు బయటకు వచ్చి సహాయం కోసం కేకలు వేశారు. సమీపంలోని మత్స్యకారులు తక్షణమే స్పందించి.. ఒకరిని కాపాడగలిగారు. మిగిలిన ముగ్గురూ మృతి చెందారు. వీరిలో హర్షిత్ (12), ప్రదీప్ (11), పాంగి బబులు (10) మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన ఎంపీ కేశినేని శివనాద్



**అంకుశం న్యూస్‌లివిజయవాడ :ఏప్రిల్ 12 :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం తన వద్దకు వచ్చిన ఓ మహిళ కుటుంబానికి ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) అండగా నిలిచారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ ప్రాంతానికి చెందిన పిళ్ళ రమణమ్మ అనే మహిళ నడుము, భుజం సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ అవసరం నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ ఎంపీ కార్యాలయాన్ని ఆశ్రయించింది. మహిళకు ఆపరేషన్ నిమిత్తం అవసరమయ్యే నిధుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపీ కేశినేని చిన్ని లేఖ రాశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,00,851 నగదు పత్రం ఎల్ఓసి మంజూరు కాగా సంబంధిత పత్రాన్ని మహిళ కుటుంబ సభ్యులకు గురు నానక్ కాలనీలోని తన కార్యాలయంలో ఎంపీ చిన్ని ఆదివారం అందజేశారు. ఆపదలో ఉన్నటువంటి రోగులకు కూటమి ప్రభుత్వంలోని సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంలో ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిళ్ళ శ్రీనివాసరావు, పరిసపోగు రాజేష్, సోలంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న డా. బీ.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 12 :**భారత రాజ్యాంగ శిల్పి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 14వ తేదీన టిటిడి ఘనంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా డా.బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి, ఆయన ఆశయాలను స్మరించుకోనున్నారు.




ఈ కార్యక్రమంలో టిటిడిలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొననున్నారు.

## మహిళా సంక్షేమమే మా ధ్యేయం!

**రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి ఎస్. జయశ్రీ**

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 12:** రాష్ట్ర స్థాయిలో జరిగిన ఒక సమావేశం లో రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు ంతీ మతి ఎస్. జయశ్రీ మాట్లాడుతూ మహిళల హక్కులు కాపాడుకోవాలి మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలి అన్న ధ్యేయం తో మహిళా సంక్షేమశీ కోసం కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. కేంద్రం లో బీసీ మహిళలకు సమూచిత స్థానం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ జీ గారికి మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ విషయం ఆమె ఆదివారం సాయంత్రం తెలియజేసారు.

# అనంతలో13న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 12 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 13వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

– అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల



కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**ఈనెల 13వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

– క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా...

– జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఏప్రిల్ 12** :అనంతపురం జిల్లాలో ఎక్కడ క్రికెట్ బెట్టింగ్ జరగడానికి వీల్లేదని ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో లిజిల్లా ఎస్పీ పి. జగదీష్, లి క్రికెట్ బెట్టింగ్‌లపై హెచ్చరికలు జారీ చేశారు. ఐపీఎల్‌ను ఆసరాగా తీసుకుని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో విస్తరించకుండా బెట్టింగ్ ముఠాలను పూర్తిగా అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. సులభంగా డబ్బు వస్తుందనే మాయలో పడితే అది కేవలం నష్టం మాత్రమే కాదు---వ్యక్తిగత జీవితం, కుటుంబ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాలన్నీ ప్రమాదంలో పడతాయని స్పష్టం చేశారు. బెట్టింగ్ వ్యసనం అప్పులు, బెదిరింపులు, మానసిక ఒత్తిడి, నేర సంబంధాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.

**హైటెక్ నిఘా -- బెట్టింగ్ నెట్‌వర్క్‌లపై డిజిటల్ వార్**

జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నాం అని ఎస్పీ జగదీష్ వివరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై సైబర్ బృందాలు నిరంతర నిఘా నిర్వహిస్తున్నాయి. బాల్–టు–బాల్ బెట్టింగ్ జరిగే ప్లాట్‌ఫార్మ్‌లలో ట్రాన్సాక్షన్ ప్యాటర్న్‌లను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తిస్తున్నాంఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో బెట్టింగ్ ప్రచారాలను ట్రాక్ చేసి చర్యలు తీసుకుంటాం. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు



అనుమానాస్పద ప్రదేశాలు, హాట్‌స్పాట్‌లలో సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణతో పాటు గ్రౌండ్ లెవెల్ ఇన్‌ఫార్మేషన్ సేకరణ.

**క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలులి :**

క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొన్నా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం... క్రిమినల్ కేసులు నమోదు, అరెస్టులు, సస్పెక్ట్ షీట్లు ఓపెన్, బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్, డిజిటల్ పరికరాల స్వాధీనంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని, ఎవరైనా అక్రమంగా బెట్టింగ్ నిర్వహించినా ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై కచ్చితమైన పర్యవేక్షణ ఉంచాలని, యువత తమ భవిష్యత్తును కాపాడుకునేలా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ జగదీష్ విజ్ఞప్తి :**

మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనించినా, ఆన్‌లైన్ ద్వారా జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. అని జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు శ్రీకారం

– ఫేజ్ వన్ కింద రూ.9.55 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**అంకుశం ప్రతినిధి రాజమండ్రి ఏప్రిల్ 12** :గోదావరి పుష్కరాలు-- 2027 సందర్భంగా చేపట్టవలసిన పనులను ఈరోజు నుంచి ప్రారంభం చేసినట్లు రాష్ట్ర దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం రాజమహేంద్రవరం నగరంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఫేజ్ 1 కింద రూ.9.55 కోట్ల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు, వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో సంప్రదాయ రీతిలో మంత్రికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 2027 జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తుగా పరిసర ప్రాంతాల ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణపై ఇప్పటివరకు మూడు రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఒక సమావేశం, 12 మంత్రులతో సబ్ కమిటీ సమావేశం, అలాగే గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రటరీలతో మరో సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుష్కరాల నిర్వహణలో విశేష అనుభవం కలిగిన నాయకుడని, ఆయన సారథ్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. రాజమహేంద్రవరం నగరంలో రూ.9.55 కోట్ల వ్యయంతో 6 దేవాదాయ సంస్థల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని మంత్రి పేర్కొన్నారు. ఆలయాల పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లోని 43 దేవాలయాల అభివృద్ధి కోసం రూ.51.79 కోట్ల నిధులు



మంజూరు చేసి టెండర్లు కూడా పిలిచినట్లు వెల్లడించారు. పుష్కరాలు రాష్ట్ర ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు రానున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించనున్నట్లు తెలిపారు. గోదావరి నది ప్రవహించే 212 కిలోమీటర్ల పరిధిలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో పుష్కర స్నానాలకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఈ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 26 నుంచి జూలై 7 వ తేదీ గోదావరి పుష్కరాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

గోదావరి పుష్కరములు-- 2027 సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ఫేజ్ .1 కింద రాజమహేంద్రవరం నగరంలో 6 దేవాదాయ సంస్థల నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో శ్రీ పందిరి మహాదేవుడు కోటిలింగాల సత్రం (పిండప్రదాన భవనం)కు రూ.3 కోట్లు, శ్రీ రమ సత్యనారాయణ స్వామి దేవస్థానం ముఖ మండపం నిర్మాణానికి రూ.1 కోటి, శ్రీ రాజమండ్రి నూనేవర్తకుల అన్నదాన సమాజం అన్నదాన భవనానికి రూ.70 లక్షలు, శ్రీ రామలింగ చౌడేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.55 లక్షలు, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం భవనం నిర్మాణానికి రూ.2.80 కోట్లు, శ్రీ చందా సత్రం కళ్యాణ మండపం మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.1.50 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తయిన తరువాత భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించబడటంతో పాటు పుష్కరాల సమయంలో యాత్రికులకు మరింత సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా దేవాలయాల అభివృద్ధి పనులు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం దుశ్శలువాతో సన్మానించారు. దేవాదాయ, పర్యటక శాఖల సమన్వయంతో టెంపుల్ టూరిజం అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, పుష్కరాల నేపథ్యంలో మంత్రి పర్యటన సంతోషదాయకమని పేర్కొన్నారు. స్థానిక దేవాలయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఫేజ్--1 కింద రూ.9.55 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు.

రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన మహోత్సవమని పేర్కొన్నారు. యాత్రికులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. దేవాలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

ఎంఎల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి మంత్రి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, ప్రాంతీయ జాయింట్ కమిషనర్ వి. త్రినాధరావు, రాష్ట్ర స్థపతి పి. పరమేశ్వరప్ప, కేఆర్ఆర్సి ఎస్‌డిసి కె. భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శేఖర్, ఎస్.ఈ. దుర్గేష్, డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు, జిల్లా దేవాదాయ అధికారి ఈ.వి. సుబ్బారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్, ఏఈ కళ్యాణ్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కార్యనిర్వహణ అధికారులు విశ్వనాథ్ రాజు, లక్ష్మీబాయి, నాగేశ్వరరావు, తారకేశ్వరరావు, శ్రీమతి వి. శ్రీదేవి, రమేష్, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 16న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ధార్మికోపన్యాసం

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 12:** టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధర్మప్రచార కార్యక్రమాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఏప్రిల్ 16వ తేదీ గురువారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 5.30 గంటలకు ధార్మికోపన్యాసం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ధార్మిక ఉపన్యాసాన్ని ఆలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందవలసిందిగా టీటీడీ కోరుతోంది.

## బీజేపీ నారీ శక్తి అభియాన్. ప్రత్యేక సమావేశం !



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 12:** భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో చరిత్రలో నిలిచిపోయేటువంటి నారీ శక్తి అభియాన్ ద్వారా చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ల బిల్లులు చట్టబద్ధం చేయడం చాలా సంతోషకరమని బిజెపి పట్టణ కార్యాలయంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో భారత దేశ అభివృద్ధికి చరిత్రలో నిలిచిపోయే ఎన్నో అద్భుతమైన సంస్కరణలో తీసుకురావడం జరిగినది.ముందుగా మనము చెప్పుకోవలసింది ఫస్ట్ మహిళా సిటిజన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు, మొట్టమొదటి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది.మహిళలకు సొంత ఇంటి కలను సహకారం చేసే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్క మహిళ తన సొంత ఇంటిని సొంతం చేసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. అలాగే బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉజ్వల యోజన ద్వారా మహిళలు పగల పగ వలన చాలా ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో ప్రతి ఒక్క ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ 2047 సంవత్సరంకు వికసిత్ భారత్ ప్రపంచ దేశాల కంటే అగ్రస్థానంలో ఉండాలని లక్ష్యంతో మన వంతు మహిళలు ఉండాలని కోరుకుంటున్నాను. అందులో దేశ జనాభాలో సగానికి పైగా ఉండే మహిళా శక్తిని గుర్తించి ఎన్నో దశాబ్దాలుగా ఎంతోమంది పోరాడి అలసిపోయారు భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ గారు సమస్యను గుర్తించి ఒక మంచి ఇల్లాలు ఇంటిని ఎలా అయితే చక్కబెడుతుందో అదేవిధంగా భారతదేశం కీలక నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో మహిళలు ఉంటే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందని భావించి మహిళలకు గత సెప్టెంబర్ 2023వ సంవత్సరంలో మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం జరిగినది ఈరోజు ఆ బిల్లుని చట్టబద్ధం చేయడం చాలా సంతోషకరమని యావత్ భారత దేశం లోని మహిళలందరూ ఈ విషయాన్ని కొనియాడుతున్నారు రాబోయేటువంటి రోజుల్లో నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ముందుకు నడుస్తామని ఈ సందర్భంగా నారీ శక్తి అభియాన్ పథకం తెచ్చిన నరేంద్ర మోడీ గారికి మహిళల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు స్థానికంగా వచ్చే ఎన్నికల్లో కూడా మహిళలు సత్తా చాటాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు పోరాళ్ల మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి శారదమ్మ, సీనియర్ నాయకురాలు రాధమ్మ, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల భాయ్, బీరే విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్!

ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలి.. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య

**చండూర్ :** రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య అన్నారు. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు రైతు కట్కూరి నరసింహ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, టీఎస్ఎం సీహెచ్ నాగయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు కొత్త వంగడాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను రైతులు పండిస్తే లాభసాటీగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతు వేసిన కొత్త రకం వరి పంటను పరిశీలించి రైతు అధిక దిగుబడి సాధించిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతన్న ట్రేడర్స్ డీలర్ దొమ్మాటి స్వామి, సంస్థ ప్రతినిధి నకిరేకంటి సైదులు గౌడ్, రైతులు మారగొని పాపయ్య, వరికుప్పల యాదగిరి, చొల్లేటి దశరథ, ఒట్టి కోటి శ్రీనివాస్, కటుకూరి సత్తయ్య, కారింగు నరసింహ, వరికుప్పల ముత్తయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపల్ల నరసింహ, దేవసారి యాదయ్య, ఓర్సు వెంకన్న, కట్కూరి కృష్ణయ్య, కట్కూరి నరసింహ, వరికుప్పల వీరయ్య, రేవల్లి మహేష్, కారింగు రాజు, వరికుప్పల వెంకన్న, జక్కలి సిద్ధు, నౌసు రాజు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే వాటిని కొనడు.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుననదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లను అధికారులు సందర్శించాలని సూచించారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుని నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం అని అన్నారు. పలు జిల్లాలలో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలన్నారు.